సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 19 | జూలై | 2024 | పేజీలు : 8

బలాకా,
విజయామాతగా
దర్శనమిచ్చిన
శ్రీ భద్రకాళి
అమ్మవారు





- రైతు రుణమాఫీ దేశానికే ఆదర్శం
- రెండు లక్షల రూపాయల రుణమాఫీ దేశ చరిత్రలోనే గొప్ప కార్యక్రమం
- రైతుల రుణమాఫీ కోసం 31 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఒకేసారి కట్టిన చరిత్ర దేశంలోనే ఎక్కడా లేదు
- ఆగస్టు 15 కల్లా రైతు రుణ మాఫీ చేస్తాం
- వరంగల్‌లో లక్షలాది మంది రైతులతో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ నిర్వహిస్తాం
- నా జీవితంలో ఇది మరపురాని రోజు
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

# చారిత్రాత్మక నిర్ణయం





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 18: రైతు రుణమాఫీ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి పలువురు మంత్రులు, రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో రైతు రుణమాఫీ 2020-2024 నిధుల విడుదల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించిన మిగతా 2లో..

## రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

రైతులకు ఇబ్బంది లేకుండా,జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు




7 లో

## రైతు సంక్షేమంలో రాష్ట్రం మొదటి స్థానం

మొదటి విడత రుణమాఫీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం జూలై 18 మేజర్ న్యూస్ సూర్య: రైతు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ మిగతా 2లో..



# చారిత్రాత్మక నిర్ణయం



మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ అనేది దేశంలోనే అద్భుతమైన గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమేనని, ఇచ్చిన మాటను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో కరీంనగర్ లో నిర్వహించిన సభలో సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు హామీ ఇచ్చారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే పార్టీకి ఎన్నో అవరోధాలు, అడ్డంకులు, నష్టం జరుగుతుందని తెలిసి కూడా వెనక్కి తిరగకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని చెప్పారు. మాట తప్పని.. మడమ తిప్పని నాయకురాలు సోనియా గాంధీ అని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకోలేదని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. వరంగల్ ఆరట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ లక్షలాదిమంది రైతుల సమక్షంలో 2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో సోనియా గాంధీ 6 గ్యారెంటీలను ప్రకటించారని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు లక్షల రుణమాఫీని అమలు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన రైతు రుణమాఫీని ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులను బ్యాంకులలో ఉన్న రుణమాఫీ నుండి విముక్తిని ప్రభుత్వం కలిగిస్తుందన్నారు. రైతు రుణమాఫీ అనేది మన జీవితంలో మర్చిపోలేని విషయమని, లక్షలాది మంది రైతులకు రుణమాఫీ ని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు రైతుల రుణమాఫీ కి హామీ ఇచ్చి విస్మరించారని అన్నారు. తన పాలనలో అప్పులతో బాధపడుతున్న రైతులను పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం రైతు రుణమాఫీ ని సంకల్పంతో అమలు చేస్తుందన్నారు. సున్నా నుంచి లక్ష రూపాయల వరకు ఉన్న రైతులకు రుణమాఫీని మొదటి దశలో నేటినుండి చేస్తున్నట్లు ప్రకటించారు. రెండు, మూడు దఫాల్లో 2లక్షల వరకు రైతు రుణమాఫీ ని అమలు చేస్తామన్నారు. రైతు రుణమాఫీకి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడం లేదని తెలిపారు. రైతులు బ్యాంకుల్లో పెట్టిన పాస్ పుస్తకాల ప్రకారం అప్పు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ నే అని చెప్పారు. రైతును రాజు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ మాట ఇస్తే అది శిలా శాసనం అని, వారు ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో రైతులకు అమలు చేస్తున్న రుణమాఫీ గురించి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు గ్రామ సభలు పెట్టి వాటి గురించిన వివరాలను గ్రామస్తులకు తెలియజేయాలన్నారు.

### వరంగల్ లో లక్షలాది మందితో రాహుల్ గాంధీ సభ.....

అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదిక నుంచి వరంగల్ కు చెందిన రైతు ఎల్లయ్య మాట్లాడగా తన ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ లో లక్షలాది మంది రైతులతో కృతజ్ఞతా సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతు ఎల్లయ్య సూచనల మేరకు రైతు డిక్లరేషన్ సభను నిర్వహించిన వరంగల్ లోనే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లకు తెలిపే విధంగా సభను నిర్వహించబోతున్నట్లు చెప్పారు. లక్షలాది మంది రైతులతో నిర్వహించనున్న సభలో రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని పెద్ద పండుగల జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమం భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగినదని పేర్కొన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇప్పటివరకు రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని చేయలేదన్నారు. ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం రుణమాఫీ




చేస్తుందన్నారు. ఆగస్టు 15 కల్లా రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని, ఈ హామీని అమలు చేస్తారా లేదా అని అనుకున్నారని, ఇప్పుడు రైతు రుణమాఫీ చేస్తుంటే ఆశ్చర్యంగా చూస్తున్నారని అన్నారు. ఆగస్టు 15లోగానే రుణమాఫీ హామీని నిలబెట్టు కుంటామన్నారు. రైతుల రుణమాఫీ కోసం 31 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఒకేసారి కట్టిన చరిత్ర దేశంలోనే ఎక్కడా లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచేలా రుణమాఫీ చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ పట్ల ప్రతి రైతు ఆనందించాల్సిన విషయం అన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ ని అమలు చేస్తుంటే దేశంలోని మిగతా రాష్ట్రాలు ఆశ్చర్యంగా చూస్తున్నాయన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందన్నారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ ని కూడా చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో అమలు చేస్తున్న 2 లక్షల రూపాయల రుణమాఫీ దేశ చరిత్రలోనే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. రైతులకు అందిస్తున్న రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందన్నారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలని రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రైతాంగం తమ గుండెల్లో పెట్టుకునేలా రుణ మాఫీ హామీని నెరవేర్చినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన రైతులు రైతు రుణమాఫీ చేయడం పట్ల మాట్లాడారు. రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంభాషించారు. అనంతరం పలువురు రైతులకు రైతు రుణమాఫీ కి సంబంధించి చెక్కులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అండ్ ఫెడరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఏడిఏ దామోదర్ రెడ్డి తదితరులు రైతులతో కలిసి ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలను వీక్షించారు. కార్యక్రమం అనంతరం జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు సంక్షేమం విషయంలో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తరువాత నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే ఘనత దక్కుతుందన్నారు. రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పట్ల రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో 22 వేల మందికి పైగా రైతులకు 145 కోట్ల రూపాయలను రుణమాఫీ జరిగిందన్నారు. రెండు, మూడో విడతల్లో మిగతా రైతులకు రుణమాఫీ జరగనుంది అన్నారు. రుణమాఫీ కి సంబంధించి బ్యాంకర్లతో కూడా సమావేశాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసాయానికి తీసుకున్న రుణాలకు మాత్రమే రుణమాఫీ డబ్బులను బ్యాంకర్లు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. వేరే ఇతర రుణాలు తీసుకుంటే వాటి కింద రైతు రుణమాఫీ డబ్బులను తీసుకోవద్దని బ్యాంకర్లను ఆదేశించినట్లు వెల్లడించారు. మండల వ్యవసాయ కార్యాలయాల్లో ఫిర్యాదుల కోసం కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంలో రాష్ట్రం మొదటి స్థానం

మొదటి పేజీ తరువాయి..

ద్వారా కలెక్టర్లకు పలు సలహాలు సూచనలు తెలిపారు.రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన 8 నెలల లోపు 2 లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రెండవ విడతలో లక్షన్నర వరకు, మూడవ విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. గురువారం గణపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,రైతులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు జిల్లాలలోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి రుణమాఫీపై రైతుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని రైతును రాజును చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఒకే సారి రెండు లక్షలు రుణమాఫీ చేయలేదని 2022 మే 06 న వరంగల్ లో రైతులకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల ఋణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు రుణమాఫీ రైతులకు పండగ లాంటిదని, రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. రైతులకు ఏమన్నా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి జిల్లా వ్యవసాయ, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16502 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలో డబ్బు జమ అవుతుందని తెలిపారు.రెండవ



విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు.రైతులకు రైతు రుణమాఫీలో ఇబ్బందులు ఎదురవకుండా గ్రీవెన్స్ పోర్టల్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్, తహసీల్దార్ మురళీధర్, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు



మహబూబాబాద్ ప్రతినిధి, జులై 18, మేజర్ న్యూస్(సూర్య): రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు వ్యవసాయ, సహకార, బ్యాంకర్స్, లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలు గురించి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 27, వేల 249, మంది రైతు కుటుంబాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకుఈ

**-అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు**

**-27వేల 249, మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ**

**-దశలవారీగా రుణమాఫీ**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

పథకం స్వల్పకాలిక పంట రుణాలకు,తేదీ .12డిసెంబర్,2018, లేదా ఆ తరువాత మంజూయిన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 09-డిసెంబర్, 2023, తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని,మొదటి విడత 1, లక్ష వరకు,రెండవ విడత 1,లక్షల 50 వేల వరకు, మూడవ విడత 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు, ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసిల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు, జిల్లాలోని సుమారు 62 బ్యాంకులు, సహకార శాఖ 6బ్యాంకులు, 18 సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందన్నారు. ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నా మన్నారు.ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో భాగంగా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రం వ్యవసాయ శాఖ కార్యాలయంలో (గ్రీవెన్స్ సెల్), ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు జి సుమలత, ఏఎస్ఓ,



7036081844,సుధాకర్, 9959493403, అరవింద్, 9381097902, లను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ నెంబర్లో సంప్రదించాలని సూచించారు.ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడి కె.అభిమన్యుడు, డిసిఓ సత్యనారాయణ, ఎల్డిఎం మూర్తి, జిల్లా నోడల్ అధికారి జి.సారయ్య, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన మండల కమిటీ ఎన్నిక



ఏటూరు నాగారం జులై 18. మేజర్ న్యూ స్ సూర్య: మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి కుమార్ ఉపాధ్యక్షులుగా. ఎం తిరుపతి. ఎస్కే రఫీ.కోశాధికారిగా తాళ్లపల్లి నరేందర్కార్యదర్శిగా కునూరు కృష్ణ సహాయ కార్యదర్శిగా గడ్డం సతీష్ గౌరవ అధ్యక్షులుగా ఈర్సవడ్ల కిరణ్ గడ్డం మహేష్ గంపల శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో గురువారం రాణి రుద్రమదేవి ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక సమావేశం ను. ఇర్సవడ్ల కిరణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశానికి ఆటో యూనియన్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్. సభ్యత్వం కలిగిన 68 మంది సభ్యులు సమావేశానికి హాజరు కావడం జరిగింది. హాజరైన సభ్యుల సమీక్షంలో నూతన అధ్యక్ష పదవికి పోటీ పడుతూ ఇర్స వడ్ల కిరణ్. తాళ్లపల్లి కుమార్.లు నామినేషన్ లు వెయ్యడం జరిగింది. ఇరువురి మధ్యన నిబంధనల ప్రకారం ఓటింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తం 68 ఓట్ల పోలు కావడం జరిగింది.కిరణ్ కు 32 ఓట్లు రాగా. తాళ్లపల్లి కుమార్ కు 36 ఓట్లు పోలయ్యాయి. నాలుగు ఓట్ల మెజార్టీతో తాళ్లపల్లి కుమార్ గెలుపొందడం జరిగింది. అధికారికంగా కుమార్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన గౌరవ అధ్యక్షులు ప్రకటించా రు. ఏటూరు నాగారం రాణి రుద్రమ్మ దేవి ఆటో యూనియన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. దీంతో ఆటో యూనియన్ సభ్యులు నూతన ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు కుంకుమలు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానూతన మండల అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్ నిరుపేద కుటుంబాలకు చెందిన ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీని వర్తింపచేయాలి


**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, జులై 18, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు లక్షలలోపు రైతు రుణమాఫీ పథకాన్ని అర్హులైన రైతులు పొందేందుకు వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులతో రైతు రుణమాఫీ పథకం అమలు తీరుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత కింద 39,635 మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. అందుకుగాను మూడు నియోజకవర్గాల వారీగా రూ. 233 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకుమొదటి విడతగా రూ.లక్ష , రెండవ విడతగా రూ. లక్ష 50 వేల వరకు, మూడవ విడతగా రూ. 2 లక్షల వరకు దశల వారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ మహాయజ్ఞాన్ని విజయవంతంగా నిర్వహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఎటువంటి సమస్యలు లేకుండా సామరస్యంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.రేషన్ కార్డు లేని వారికి కూడా రైతు రుణ మాఫీ వరిస్తుందని తెలిపారు. రుణమాఫీ వర్తింప చేయడంలో గతంలో రైతులు ఇతరత్రా పథకాల చేత పొందిన రుణాలకు ఎటువంటి సంబంధం లేదని, కేవలం వ్యవసాయ రుణాలకు మాత్రమే రుణ మాఫీ వర్తిస్తుందన్నారు. రుణ మాఫీ పై బ్యాంక్ అధికారులకు పవర్ పాయింట్



ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మహిళా శక్తి పథకాన్ని ప్రాధాన్యతాంశంగా భావించాలన్నారు.మత్స్య శాఖ ద్వారా సుమారుగా రెండు వేల మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వారికి డిఆర్డిఏ ఏపీఎంలతో కలిసి బ్యాంకర్స్ మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, పాడి, కోళ్ల పరిశ్రమ, ఆహార పదార్థాల ఉత్పత్తులు, మండలానికి ఒక మీ-సేవ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అలాగే సోలార్ యూనిట్స్ చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి లత, సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, ఇతర బ్యాంక్ ల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు దొంగలను అరెస్ట్ చేసిన గీసుగొండ పోలీసులు



గీసుగొండ జులై 18 మేజర్ న్యూస్ (సూర్య): జులై 17 రోజున సాయంత్రం గొర్రెకుంట క్రాస్ రోడ్ వద్ద గీసుగొండ యస్.ఐ జాని పాష ఆధ్వర్యంలో

**రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**తాళం వేసిన ఇండ్లే టార్గెట్**

**జి.బాబు లాల్ - గీసుగొండ సిఐ**

పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు రెండు స్కూటీల పై అనుమానాస్పదంగా ప్రయాణిస్తుండగా పోలీసులు వారిని పట్టుకొని విచారించగా కాశిబుగ్గ కు చెందిన పల్లకొండ ఉపేందర్,పళ్లకొండ వంశీ,పులిచేరి ప్రసాద్, జూలూరి ధనుష్ గా తెలిపారని పేర్కొన్నారు.వీరు గతంలో గొర్రెకుంటలోని టీ.ఎస్.ఎన్.పి.డీ.సీ ఎల్ ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ షెడ్ లోని కాపర్ వైర్లను,గోపాల్ రెడ్డి నగర్ ఇంటి తాళం పగులగొట్టి డబ్బులను,హరిహర ఎస్టేట్ లోని అపర్ణ అపార్ట్మెంట్ లో మరో ఇంటి తాళం పగులగొట్టి డబ్బులను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని సిఐ తెలిపారు. దొంగతనానికి వాడిన రెండు స్కూటీ లను సీజ్ చేశామని,దొంగలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు పేర్కొన్నారు. జులై18 వ తేదీన నిందితులను కోర్టులో హాజరు పరుచుతున్నట్లు సీ.ఐ బాబులాల్ తెలిపారు.

## పాఠశాలకు మహనీయుల

## చిత్ర పటాల అందజేత



గీసుగొండ జులై 18 మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దేశభక్తి, మహనీయుల ఫోటో ఫ్రెమ్స్ ను ప్రజా సేవకులు, కాంగ్రెస్ నాయకులు అల్లం బాల కిషోర్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి పాఠశాల హెచ్ఎం మిడివిల్లి పట్టాభి కి అంద చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులకు దేశభక్తి నాయకుల చరిత్ర, వారి సేవలు గుర్తించడానికి, దేశభక్తి, శాస్త్రీయ దృక్పథం పై అవగాహన కల్పించడానికి, దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అల్లం బాల కిషోర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు హెచ్ఎం పట్టాభి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్,నాయకులు వీరగోని రాజ్ కుమార్,మాదాసి రాంబాబు,కొమ్ము శ్రీకాంత్,దౌడు భరత్,కంది కొండ రాజ్ కుమార్,కోల ప్రదీప్,మర్రి చేరాలు,తోట కమలాకర్,గాడిదల బొందాలు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సాహసోపేతమైన నిర్ణయం

### రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### కొమ్ము శ్రీకాంత్,కాంగ్రెస్ సీనియర్ మండల నాయకులు



గీసుగొండ జులై 18 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు మేలు జరుగుతుందని, వ్యవసాయానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గీసుగొండ మండల సీనియర్ నాయకులు శ్రీకాంత్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఏక కాలం లో చేయడం సాహసోపేత నిర్ణయమని,మొదటి దశ లో ఒకే సారి లక్ష రూపాయలు రైతుల ఖాతా లోకి వేయడం గొప్ప నిర్ణయమని కొనియాడారు.ఆగస్ట్ 15 లోపు రైతులు తీసుకున్న రెండు లక్షల రుణాలు మొత్తం మాఫీ అవుతాయని అన్నారు.రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ,రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు రైతులకు అందుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వెంకటేష్



నెల్లికుదురు జూలై 18 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనుఒక్కొక్కటిగా అమలు చేస్తూప్రజల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గురువారం మండలంలోని మునీగలవీడు గ్రామంలోనిగ్రామపంచాయతీ ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలోగ్రామ శాఖ అధ్యక్షులు ఈసంపల్లి వెంకటేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు .అనంతరం వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వంప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూప్రజల పక్షాన ఉంటుందనిఅన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోకొద్దిగా ఆలస్యం జరిగినప్పటికీప్రజలకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీలోనేననిఅన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుదేశ బోయిన ముత్యాలు,పట్నం శెట్టి నాగరాజు, ఇసంపెల్లి యాకయ్య,నిరుడి అనంతరెడ్డి,గట్టు ప్రభాకర్,ఈసంపెల్లి నాగ రాజు,గ్రామ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# ముదిరాజ్ రిజర్వేషన్‌లను

# బీసీడీ నుండి బీసీఏలోకి మార్చాలి



### రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్

నెల్లికుదురుజూలై 18(మేజర్ న్యూస్ సూర్య); ముదిరాజ్ రిజర్వేషన్ లను బీసీడీ నుండి బీసీఏ లోకి మార్చి, ముదిరాజ్ ల హక్కులను తెలంగాణ ప్రభుత్వం అందించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో ముదిరాజ్ లకు అభయహస్తంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలను సమర్పించే కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సెంటర్ నుండితహసిల్దార్ కార్యాలయంవరకు ర్యాలీనిముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య,మోప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలందుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ కుల సభ్యులు జై ముదిరాజ్, జై జై ముదిరాజ్, ముదిరా జుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలతో భారీ సంఖ్యలో తాసిల్దార్ కార్యాలయానికి చేరుకునితహసిల్దార్ కోడి చింతల రాజు కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఇన్చార్జిగుండ వెంకన్న,మోప రాష్ట్రకార్యదర్శితోట రమేష్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ముదిరాజులకు ఇచ్చిన హామీల ను అమలు చేయాలని బిసిడి నుండి బీసీఏలోకి ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వం పంపిణీ చేసే చేప పిల్లల విధానాన్ని రద్దుచేసి



బదులుగా నగదు బదిలీని అందించాలని, ముదిరాజుల సంక్షేమం కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం రూ.1000 కోట్ల రూపా యలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శిగువ్వ శ్రీనివాస్,ఉపాధ్యక్షులునార బోయిన మల్లయ్య,దండి రఘుపతి,వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులుబండారి మల్లయ్య,నార బోయిన వెంకన్న,కోలసోమయ్య,డేగల వెంకన్న,ఆవుల వెంకన్న, గొడుగు సత్తయ్య,మంద వీరస్వామి,బాధ ఉప్పలయ్య, బిక్షపతి, మందు అశోక్,తోట సురేష్,నారబోయినగుట్టయ్య,వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుని కుటుంబానికి

## ఆర్థిక సహాయం

పరకాల, జులై 18, మేజర్ న్యూస్: 2022 –23 సంవత్సరంలో 10వ తరగతి వరకు తమతో పాటు చదువుకున్న నేరెళ్ల విజయ్ కుమార్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం విజయ్ కుమార్ కుటుంబాన్ని తోటి మిత్రులు పరామర్శించి తమ వంతుగా 33 వేల 500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## గీసుగొండలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకాలు

### భీమగాని సౌజన్య - టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ



గీసుగొండ జులై 18 మేజర్ న్యూస్ (సూర్య): సీఎం రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ పై మొదటి విడత గా లక్ష రూపాయల నిధులు రైతుల ఖాతా లోకి విడుదల చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ భీమగాని సౌజన్య మాట్లాడుతూ రైతులు రుణమాఫీ పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మొదటి దపాలో రైతుల ఖాతాలో లక్ష రూపాయలు జమచేయడం అభినందనీయమని ,ఆగస్ట్ 15 లోపు రైతుల రుణాలు మాఫీ అవుతాయని,సీఎం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఉన్న రైతుల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు.కార్యక్రమంలో పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,నాయకులు వీరగొని రాజ్ కుమార్,దౌడు భరత్, కొమ్ము శ్రీకాంత్, జావిద్,తాటికొండ నరేందర్,దౌడు ప్రవీణ్,దౌడు సునీల్,జెమిని రాజు,దౌడు అనిల్,బోడకుంట్ల రాజు, వటుకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి

### ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్
### పోర్టల్ ద్వార పరిష్కారానికి చర్యలు
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ జూలై 18 మేజర్ న్యూస్ సూర్య : రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16,502 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు.రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు.బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని తెలిపారు .2023 డిసెంబర్ 09 వ తేది వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు ఋణ మాఫీ ఉంటుందని తెలిపారు. రుణమాఫిలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి,వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.





## గుడుంబా తరలిస్తున్న
## రెండు బైకులు స్వాధీనం ముగ్గురి అరెస్ట్
### పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ

పరకాల, జులై 18, మేజర్ న్యూస్: గుడుంబా తరలిస్తున్న రెండు బైక్ లను స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేసినట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. గురువారం ఉదయం పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనాలపై గుడుంబా తరలిస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను , 30 లీటర్లు గుడుంబా ను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. శాయంపేట మండలం సూర్యనాయక్ తండా నుండి వసంతాపూర్ వైపు జరుపుల లింగా నాయక్ యమహా ఫాసినో స్కూటీ పై 20లీటర్లు గుడుంబా తరలిస్తుండగా పట్టుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సంగెం మండలం పల్లారిగూడ నుండి గీసుకొండ మండలం ఊకల్ కు హీరో హోండా స్ప్లెండర్ పై గుడుంబా రవాణా చేస్తున్న గుగులోత్ సమ్మయ్య, గుగులోత్ ధర్మ లను అరెస్ట్ చేసి వారి వద్దనుండి 10 లీటర్ల గుడుంబా, బైక్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై వై. జ్యోతి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణా చారి, కానిస్టేబుల్స్ దిలీప్, అఖిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా

# రైతు ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి

### రుణమాఫీ ఫిర్యాదుల పరిష్కారానికి
### ప్రతి మండలంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
### రైతులకు ఇబ్బందులు తలెత్తితే
### గ్రీవెన్స్ పోర్టల్ ద్వార పరిష్కారానికి చర్యలు
### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూలై 18 (మేజర్ న్యూస్): రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, పిఎసీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సిఈఓ లు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 12,906 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు.రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన రుణ వివరాలు, రుణమాఫీ జరిగిన తరవాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని, ఋణ మాఫీ వచ్చిన వారి వివరాలు, రాని వారి వివరాలు పక్కగా ఉండాలన్నారు. భ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతు ఋణ మాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ




జరుగుతుందని, రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలను జతపరచాలని ఆయన పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 9వ తేది వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు ఋణ మాఫీ ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఋణ మాఫీకి సంబంధించి అర్హుల యొక్క జాభితా వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగుతుందని అన్నారు. రుణమాఫిలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ పై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, మండలాల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, లీడ్ బ్యాంక్ అధికారి డిసిఓ సర్దార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సిఈఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.





## 1999, 2000 విద్యార్థులు అభినందనీయం

**లక్ష రూపాయల విలువ చేసే వాటర్ ప్యూరిఫైడ్ ఫ్రెజర్ బహుకరణ**

**యువకులను అభినందించిన తాసిల్దార్,ఎస్ఐ**

నెల్లికుదురు,జులై,18మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1999- 2000 సంవత్సరం పదవ తరగతి విద్యభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు లక్ష రూపాయల విలువ చేసే వాటర్ ప్యూరిఫైడ్,ఫ్రిజర్ బహుకరించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గురువారం పూర్వ విద్యార్థులు తహసిల్దార్ కోడి చింతల రాజు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ ఎంఈఓ గుగులోతు రాము చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన తహసిల్దార్ ఎస్సై మాట్లాడుతూ.. ఉన్న ఊరును చదువుకున్న పాఠశాలను మరవకుండా పూర్వ విద్యార్థులంత ఏకమై సేవా కార్యక్రమాలు చేస్తూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం పట్ల వారిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థితిలో ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తు ను ఎంచుకోవాలన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకొని అందరం జిల్లా పరిషత్ పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ముందుకు వచ్చామని తెలిపారు. భవిష్యత్తులో స్కూల్లో అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, ఎస్ఎంసి చైర్మన్ పొన్నం మమత తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ సాధిస్తాం

**పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ**



మహబూబాబాద్, టౌన్, జులై 18, మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ సాధిస్తామని పీఆర్టీయు టీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అన్నారు.జిల్లా పీఆర్టీయు టీఎస్ సభ్యత్వ నమోదు వారోత్సవాలను గురువారం సంఘం జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ స్థానిక కంకర బోర్డు బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ.. అనేక కోర్టు కేసులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించిఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ఇప్పించినట్లు తెలిపారు. ఎస్జీటీ ఉపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాలలలో 5500 ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు కోసం కృషి చేస్తామని,జీఓ 317 ద్వారా ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లా కు బదిలీ చేయడం కోసం కృషి చేస్తామని, అదేవిధంగా ఏకీకృత సర్వీసు నిబంధనలు సాధించి మండల విద్యాధికారి పోస్టులను,డైట్ లెక్చరర్ పదోన్నతులు ద్వారా లభించే విధంగా కృషి చేస్తామని,12 సంవత్సరాల స్కూల్ అసిస్టెంట్ సర్వీస్, 24 సంవత్సరాల ఎస్జీటీ సర్వీస్ పూర్తయిన వారికి త్వరలోనే గెజిటెడ్ హోదా ఇప్పిస్తామని తెలిపారు. సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచుతామని సంఘం జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల శాఖ అధ్యక్షుడు కె. వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య రామోజీ నాయక్,రాష్ట్ర బాధ్యులు ఉమాదేవి,శ్యామల దేవి, కోట కనకయ్య, హాలియా నాయక్, విజయ్, ప్రవీణ్ కుమార్,చిట్టిబాబు, సుజాత, శ్రీనివాస్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కళ్ళల్లో రుణమాఫీ సంబరాలు




**మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ : మాజీ ఎంపీపీ నర్సంపేట కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు... గ్రామ పార్టీ ముఖ్య నాయకులు**

ఖానాపూరం జులై 18,మేజర్ సూర్య న్యూస్: ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ బొడ్రాయి సెంటర్లో గురువారంరోజు రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి పాలాభిషేకం చేశారు.రైతు రుణమాఫీ సంబరాల్లో ముఖ్య అతిధి గా పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి(మాజీ ఎంపీపీ )తక్కల్లపల్లి రవీందర్ రావు ,అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్దీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రైతు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు గురువారం లక్ష రూపాయలలోపు బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరికీ మాఫీ అయినా సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (బొడ్రాయి సెంటర్) వద్ద జరిగిన రైతు రుణ మాఫీ సంబరాల జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి బాణాసంచాం కాల్చడం జరిగింది. వందల సంఖ్యలో హాజరైన రైతులను ఉద్దేశించి రవీందర్ రావు మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరగడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండగల చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం



అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏఎంసి డైరెక్టర్ గట్టి సారంగపాణి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి అచ్యుతం ,సీనియర్ నాయకులు ఈరుకు ప్రభాకర్ రావు, నడిపెల్లి సంపత్ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునెందర్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్, మాజీ వార్డ్ మెంబర్స్ పొనుగోటి ప్రవీణ్ రావు, చెరప సమ్మక్క, బుర్ర మురళి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ముస్కు మోహన్, బండి సంజీవ, అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న, బిసి సెల్ అధ్యక్షులు కదురు సారయ్య,గ్రామ పార్టీ కార్యదర్శి కర్ల రాజేందర్, ఇసం నర్సయ్య,బొంపల్లి అనిల్ రావు, ఎండి సమ్మద్, బుడిగ రాజు, బొమ్మగాని ఉప్పలయ్య, ఓడపల్లి రాజు, యకసామి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనగలరు.

## సెయింట్ అగ్నెస్ హైస్కూల్‌లో చిల్డ్రన్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న**

**ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్**



డోర్నకల్ జూలై 18: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ లోని సెయింట్ అగ్నెస్ స్కూల్ లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు ఘనస్వాగతం పలికిన పాఠశాల యాజమాన్యం ఔఓఎఓఎ పూర్తి చేసిన చిన్నారులకు యంగ్ గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు,కష్టం తెలియని జీవితం మీది,చదువుపై దృష్టి పెట్టండి గొప్ప గొప్ప విజయాలు సాదించండి, భవిష్యత్తు లో మీరే ఇంజనీర్లు, డాక్టర్లు,ఐఏఎస్,ఐపిఎస్ లు అవుతారు,అదే విధంగా ముందుకు వెళ్ళండి,విజయాలు మీ చెంతకు చేరుతాయన్నారు ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది,ఆహ్వానించిన మీ అందరికి కృతజ్ఞతలు, కొన్ని సందర్భాల్లో నా బాల్యం గుర్తొచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ సిఐ ఉపేందర్ రావు, పార్టీ ఇంచార్జి రవీందర్ రెడ్డి, నాయకులు వీరన్న,కోటిలింగం, శ్రీనివాస్ అధికారులు పార్టీ ముఖ్యనాయకులు,పాఠశాల యాజమాన్యం ,విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## ఉదారతను చాటుకున్న మరిపెడ పోలీసులు

**పీసీ ముజాఫర్‌ను అభినందించిన స్థానికులు**

మరిపెడ,జూలై 18,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ పట్టణ కేంద్రంలోని వరంగల్ - ఖమ్మం హైవే పై ప్రమాదకర గుంత ఏర్పడింది.మంగళవారం రాత్రి మరిపెడ మండల వీరారం గ్రామానికి చెందిన తాళ్ల శ్రీను గుంతలో బైక్ అదుపు తప్పిపడి మృతి చెందాడు.గురువారం విషయాన్ని గమనించిన స్థానిక అదనపు ఎస్సై సంతోష్ ప్రమాదకర స్థితిలో ఉన్న గుంతను పూడిపించడానికి ట్రాలి ఆటోలో ఇసుక,కంకర్, సిమెంట్ ను తీసుకొని వచ్చారు.పోలీస్ కానిస్టేబుల్ ముజాఫర్ తల పై తట్ట మోస్తూ ఆగుంతలో సిమెంట్ ,ఇసుక,కంకర ను పోసిపూడ్చి వేశారు.పీసీ ముజాఫర్ ను పలువురు అభినందించారు.పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సై కి,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రగతి శీల మార్పు వెనుక కమ్యూనిస్టుల త్యాగాలు

### -పొత్తుల కోసం వెంపర్లాడం పోటీకి సిద్ధం కావాలి
### -ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి శ్రేణులకు దిశానిర్దేశం
### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కురవి జూలై18, మేజర్ న్యూస్ (సూర్య): గత వందేళ్ళుగా ఈ దేశంలో వచ్చిన ప్రతీ ప్రగతిశీల మార్పు వెనుక కమ్యూనిస్ట్ ల, పోరాటాలు,త్యాగా లున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. గురువారం కురవి మండల కేంద్రం ఈశ్వర సాయి ఫంక్షన్ హాల్లో సిపిఐ మహబుబాబాద్ జిల్లా నిర్మాణ సమావేశం డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆధ్యక్షతన జరిగింది . కార్యక్రమంలో భాగంగా పార్టీ పతాకన్నీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు ఎగుర వేశారు.ఈ సందర్భంగా కూనౌనేని సాంబశివరావు మాట్లాడుతూ శతజయంతి






ఉత్సవాలు జరుపుకుంటున్న ఏకైక పార్టీ సిపిఐ అని, మనపార్టీ నాయకత్వం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి, నిస్వార్థా తో పనిచేసి ప్రతీ గ్రామం లో పార్టీని విస్తరౌప చేయాలని, బి ఆర్ ఏస్ ఖాళీ అవుతున్న నేపథ్యంలో మనం ఆ స్థానాన్ని భర్తీ చేసుకోవాలని, రాబోయేరోజులలో పొత్తుల కోసం వెంర్లాడమని, స్థానిక సంస్థల ఎన్నికలలో మన పార్టీ క్రియాశీలకంగా పాల్గొనడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్రరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్ రావు, బి అజయ్ సారధి రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్ పార్టీ మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు నాగేశ్వర్ రావు, పెరుగు కుమార్, వరిపల్లి వెంకన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, పాండురంగా చారీ,చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి,ఓమ బిక్షపతి, నవీన్,బాలకృష్ణ, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

వరంగల్ టౌన్, జూలై 18 , మేజర్ న్యూస్: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార,సంబంధిత అధికారులు, బ్యాంకర్స్ లతో రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 26 వేల 396, మంది రైతులకు రూ. 134 కోట్ల 20 లక్షలు మొదటి విడతగా రైతుల రుణ ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు 12 డిసెంబర్ 2018, లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు, 9 డిసెంబర్, 2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. మొదటి విడత 1 లక్ష వరకు, రెండవ విడతలో 1 లక్ష 50 వేల వరకు, మూడవ విడతలో 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసిల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బ్యాంకులు, సహకార శాఖ బ్యాంకులు, సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని, ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేక హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3434 , మొబైల్ నంబర్ 9154252936 ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రైతులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఈ నెంబర్లు లో సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయం ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాళ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ హెచ్ రాజు , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ బ్యాంక్ మేనేజర్ సత్యం, వరంగల్ కోపరేటివ్ బ్యాంక్ సీఈవో వజీర్ సుల్తాన్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సంజీవ రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ మాధవి, జిల్లా నోడల్ అధికారులు,బ్యాంకర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో తీరిన కరెంటు సమస్య

మరిపెడ,జూలై 18,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గత కొంతకాలంగా ఎస్సీ దళిత కాలనీలో కరెంటు సమస్య తీవ్రంగా ఉండడంతో 11వ వార్డ్ కౌన్సిలర్ పరశురాములు మున్సిపల్ కౌన్సిల్ లో సమస్య ను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు.గురువారం మరిపెడ మున్సిపల్ 10 మరియు 11 వార్డుల లో 25 కే.వి రెండు ట్రాన్స్ఫార్మర్లను అమర్చి విద్యుత్ సమస్యను అధికారులు పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు పాల్గొని ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాట్లు చొరవ తీసుకున్న ఏఈ అన్నారపు పావని మరియు మున్సిపల్ చైర్మన్ సింధూరరవి,వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి లకు,కమిషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి,విద్యుత్ ఏఈ



అన్నారపు పావని,సబ్ ఇంజనీర్ మహమూద్,ఫోర్ మెన్ బందు యాకయ్య, లైన్ ఇన్స్పెక్టర్ రమణయ్య ,లైన్మెన్లు బానోత్ బికోజి,నాగమల్లు కాంట్రాక్టర్ ఉమేశ్ ,గోల్కొండ వెంకన్న, వీరబాబు బాష్పంగు ఎడె ల్లి సైదులు,గోల్కొండ ఉప్పలయ్య,పచ్చబండి వెంకన్న,మిల్లు ఉప్పలయ్య ,ప్రభాకర్,వీరన్న, మున్సిపల్ సిబ్బంది అశోక్, ఉపేందర్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను సేవించి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు

## టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్

టేకుమట్ల జూలై 18 మేజర్ న్యూస్ సూర్య: నిషేధిత గంజాయి. బోనో పిక్స్ లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్ విధ్యార్థులకు సూచించారు. గంజాయి. బోను పిక్స్ లాంటి ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల కలిగే నష్టాలపై టేకుమట్ల పోలీసుల అధ్వర్యంలో టేకుమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విధ్యార్థులకు అవగాహన సదస్సు ను టేకుమట్ల ఎస్సై బోబికారి ప్రసాద్ కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై గోగికారి ప్రసాద్ విద్యార్థులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని. ఈ ప్రమాదం భారీన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందనిఆయన అన్నారు.

కొంత మంది వ్యక్తులు తమ అక్రమార్జునే ధ్యేయంగా డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని. ఎన్నో అశలతో మిమ్మ ల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎంతగానో మనోవేదనకు గురౌవుతున్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియో గం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని. అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని. ప్రధానంగా గంజాయి లాంటి మత్తు



పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపిస్తోందని. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణా, విక్రయాలు పాల్పడుతున్న వారిపై పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని. ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన సమాచారం అందించడం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని. పెద్దఎత్తున గంజాయి సమచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులుగా పి అమరేందర్ రెడ్డి ఎస్ఐ టేకుమట్ల పోలీస్ స్టేషన్, కే రాజేశ్వరరావు, హర్షవర్ధన్,అంబాల రమేష్, సి సుధాకర్ పి ఐలయ్యలను కమిటీ సభ్యులుగా నియమించారు ఈ సమావేసంలో హెచ్ఎం సుధాకర్ ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ రమేష్ కానిస్టేబుల్ మహేందర్ హోంగారడ్స్ గంగరాజు మొగిలి, తాజా మాజీ వైస్ ఎంపీపీ ఐలయ్య ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు, విద్యార్థిని విధ్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతు రుణమాఫీ అమలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 18, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీని అమలు చేస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పై జిల్లాలోని వివిధ బ్యాంకర్లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రైతుల రుణమాఫీ కి సంబంధించిన ప్రభుత్వం జమ చేసే డబ్బులను ఇతర అప్పుల కింద బ్యాంకులు జమ చేసుకున్నట్లయితే



చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ కార్యకలాపాలు స్థిరంగా ఉండేలా చూడడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పంట రుణమాఫీ-2024 పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ పథకం తెలంగాణలో భూమి కలిగి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణం ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కింద వర్తిస్తుందన్నారు. ఈ పథకం 2023 డిసెంబర్ 9వ తేదీ నాటికి బకాయి ఉన్న అసలు వర్తింపయ్యే వడ్డీ మొత్తం పథకానికి అర్హత కలిగి ఉంటుందన్నారు. అర్హత కలిగిన రైతులకు రుణమాఫీ మొత్తాన్ని డిబిటి పద్ధతిలో నేరుగా రైతు రుణ ఖాతాలకు జమ చేయబడుతుందన్నారు. రైతు రుణమాఫీ పథకం గురించి రైతుల సందేహాలకు, తమ ఇబ్బందులను ఐటీ పోర్టల్ ద్వారా లేదా మండల స్థాయిలో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాల వద్ద తెలుపవచ్చని పేర్కొన్నారు. ప్రతి అభ్యర్థనను సంబంధిత అధికారులు 30 రోజుల్లోపు పరిష్కరించి దరఖాస్తుదారుకి తెలపాల్సి ఉంటుంది అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సమావేశాన్ని నిర్వహించగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి మండలంలో ఫిర్యాదుల కోసం ఒక అధికారిని నియమించాలని, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పంటల విస్తీర్ణాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఎరువులు ఎంత అవసరమో ప్రతిరోజు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి నాగేశ్వర్ రావు, ఇతర అధికారులతో పాటు వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము

### రైతు రుణమాఫీ -2024, నిధుల విడుదల కార్యక్రమం




మహబూబాబాద్ ప్రతినిధి, జులై18,మేజర్ న్యూస్ (సూర్య): రైతు రుణమాఫీ - 2024, నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా అన్ని జిల్లాల రైతు వేదికల తో పాటు మహబూబాబాద్ జిల్లాలో గురువారం ఏటిగడ్డ తండా, జమల్లపల్లి రోడ్డు లోని రైతు వేదికలోఎంపీలు, ఎంఎల్ ఏలు, ఎంఎల్సీలు, కలెక్టర్లు, రైతులతో వర్చువల్ విధానం (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు రుణ మాఫీ పథకాన్ని ప్రారంభించారు.ఈ క్రమంలో మొదటి విడత కింద రూ. లక్ష లోపు రుణ మాఫీ సొమ్మును రైతుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 577 రైతు వేదికల్లో ఈ రైతు రుణ మాఫీ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టుకున్నా మని అన్నారు. ప్రభుత్వం మాట ఇస్తే శిలాశాసనం అని వ్యాఖ్యానించారు. నా జీవితంలో ఈ రోజు ఎప్పటికీ గుర్తుండిపోయే మరపురాని రోజు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, సింగ్ మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, రైతు ప్రతినిధి వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.అభిమన్యుడు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్ , జూలై 18, మేజర్ న్యూస్: ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాకు సంబంధించిన వర్ధన్నపేట, వరంగల్ తూర్పు , నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవిఎం స్ట్రాంగ్ రూములను, డిస్టిక్ వేర్ హౌజ్ ను, గోదాం నెంబర్ 11 లోని రిపేర్లు అండ్ ట్రైనింగ్ ఈవీఎంల స్ట్రాంగ్ రూములను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద లాగ్ బుక్, సిసి కెమెరా పర్యవేక్షణ, వాచ్ రూమ్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ పిటిషన్ పీరియడ్ పూర్తయ్యే వరకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కాల వ్యవధి పూర్తయిన తదుపరి జిల్లాలోని వర్ధన్నపేట వరంగల్, తూర్పు, నర్సంపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేర్ హౌస్ కు తరలించి భద్రతతో ఉంచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

